GSTIN-NO:36FKPSI306PIZX
epaper:tmedia.net.in
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
ఖమ్మం-భద్రాద్రి సూర్యాపేట
శుక్రవారం , జులై 18, 2025
పేజీలు 3

## పనులను సకాలంలో పూర్తి చేయాలి

**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**



**టీ మీడియా,జులై17, ఖమ్మం:** నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు గురువారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 37వ డివిజన్ లో మునిసిపల్ సాధారణ నిధులు రూ. 175 లక్షలతో రైల్వే స్టేషన్ దగ్గర్లో నిర్మించనున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలం లో పూర్తి చేయాలని తెలిపారు. ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా తమ వంతు సహకారం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలు పెద్ద ఎత్తున నాటి, వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్ల వెడల్పుతో నగరం సుందరంగాను, ప్రజలకు సౌకర్యవంతంగాను ఉంటుందన్నారు. రోడ్ల

మిగతా 3లో

## మహిళల ఆర్థిక సాధికారతే

# ప్రభుత్వ లక్ష్యం

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ఘనంగా ఇందిరా మహిళ శక్తి సంబరాలు**




**టీ మీడియా, జులై 17, పాలేరు ప్రతినిధి:** మహిళల ఆర్థిక సాధికారతే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యమని,ఆ దిశగా దృఢ సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.కూసుమంచి మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ ఆవరణలో గురువారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి పాలేరు నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు,లోన్ భీమా, ప్రమాద భీమా చెక్కులు,ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ 18 నెలల క్రితం పాలేరు నుంచి కనివిని ఎరుగని మెజారిటీతో తనతో పాటుగా రావణాసుర పరిపాలన వద్దని ప్రజలందరూ రాష్ట్ర వ్యాప్తంగా 2023 డిసెంబర్ లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ కి అధికారం కట్టబెట్టారన్నారు.గతః ప్రభుత్వం బెల్ట్ షాపులు పెట్టి ప్రోత్సహిస్తే, మీరు ఎంచుకున్న ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులను ఇచ్చిందని, రెండు రోజుల క్రితమే రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీని ముఖ్యమంత్రిరేవంత్రెడ్డి ఆధ్వర్యంలోతుంగతుర్తిలోప్రారంభించారనితెలియచేశారు కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మన ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.మహిళా సంఘాల నుంచే ఆడబిడ్డలు ఇందిరమ్మ ఇళ్లు కట్టు కోవడానికి రుణాలు ఇవ్వడం జరిగిందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

**వడ్డీ లేని రుణాలను అందిస్తున్నాం**

పాలేరు నియోజకవర్గంలోని 4,585 మహిళా సంఘాలకు 5 కోట్ల 62 లక్షల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.అద్దె ఆర్టీసీ బస్సులు,ఇసుక రీచ్ ల నిర్వహణ, స్త్రీ టీమ్స్,షీ రాక్స్ కేంద్రాలు ఎన్నో ఏర్పాటై,మహిళలు ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడి, ఆర్థిక

మిగతా 3లో



## సామర్థ్యాల పెంపునకు కృషి చేయాలి

**కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్**

**టి మీడియా, జులై 17,కోదాడ :** విద్యార్థుల కనీస సామర్థ్యాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. గురువారం కోదాడ పట్టణ బాలుర ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాఠశాల ప్రాంగణంలో మున్సిపల్ శాఖ సహకారంతో విరివిరిగా మొక్కలు నాటాలని సూచించారు. అనంతరం పాఠశాలలో అదనపు గదుల నిర్మాణాన్ని పరిశీలించారు. బాలికల ప్రత్యేక టాయిలెట్ల కోసం రూ.7 లక్షలు మంజూరు చేస్తూ వాటి నిర్మాణానికి ఆదేశించారు. అనంతరం పదో తరగతి విద్యార్థుల పఠనాశక్తిని, రూ.20 లక్షలతో నిర్మిస్తున్న ప్రత్యేక కంప్యూటర్ ల్యాబ్, నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులను, పాఠశాల రికార్డులను పరిశీలించారు.

**గైనకాలజిస్ట్ గైర్హాజరిపై ఆగ్రహం**

ప్రభుత్వ దవాఖానాను పరిశీలించిన కలెక్టర్ ప్రసూతి వైద్యురాలు విధుల గైర్హాజరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఎప్పుడు తనిఖీకి వచ్చినా వైద్యురాలు విధుల్లో ఉండడం లేదని, ఈ అంశంపై నివేదిక సమర్పించాలని దవాఖానా సూపరింటెండెంట్ డాక్టర్ దశరథను ఆదేశించారు. ఆ తర్వాత ఔషదాల స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. రోగులకు మందులు అందుతున్నాయా? లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంద పడకల దవాఖానా నిర్మాణ పనులను పరిశీలించారు.

**ఎరువుల దుకాణం తనిఖీ**

పట్టణంలోని ఎరువుల దుకాణాలను కలెక్టర్ పరిశీలించారు. యూరియా, డీఏపీలపై ఆరా తీశారు. స్టాక్ రిజిస్ట్రర్‌ను తనిఖీ చేశారు. అలాగే రైతులకు అందిస్తున్న బిల్లు బుక్కులను, రసీదులను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, సకాలంలో ఎరువులను అందజేయాలన్నారు. వ్యవసాయ అధికారి ఎప్పటికప్పుడు నిల్వలను పరిశీలించి రైతులకు ఎలాంటి లోటు లేకుండా చూడాలని ఆదేశించారు. ఆయన వెంట ఆర్డీఓ సూర్యానారాయణ, తాసీల్దార్ వాజిద్‌అలీ, డీపీఎస్‌హెచ్ వెంకటేశ్వర్లు, ఎంఈఓ సలీం షరీఫ్, ఇన్‌చార్జి హెచ్‌ఎం డి.మార్కండేయ ఉన్నారు.

మిగతా 3లో

## నాణ్యమైన బొగ్గు సరఫరాకు చర్యలు

**-సింగరేణి డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రు**



**టీ మీడియా,జులై17,రామవరం :** వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సింగరేణి సంస్థ డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రు అన్నారు. గురువారం కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లి జెవిఆర్ ఓ.సి, జెవిఆర్ సి.హెచ్.పి ని డైరెక్టర్ పా సందర్శించారు. ముందుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెం రాజు కొత్తగూడెం ఏరియా తరపున పూల మొక్కను బహుకరించి, శాలువాతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం జనరల్ మేనేజర్ క్యాంప్ కార్యాలయంలో జేవిఆర్ఓసి, కిష్టారం ఓసీ ఉపరితల గనుల మ్యాపుల ద్వారా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్, సంబంధిత ప్రాజెక్ట్ ఆఫీసర్లు ఉపరితల గనుల వివరాలను వివరించారు. ఈ సందర్భంగా జీఎం నూతనంగా అనుమతులు వచ్చిన ప్రాజెక్టు వికే ఓ.సి ఉపరితల మైన్ వివరాలను, వాటి రికార్డులను వివరించారు.

అనంతరం జెవిఆర్ ఓ.సి ని సందర్శించి వ్యూ పాయింట్ ద్వారా బొగ్గు

మిగతా 3లో

## సమాజం తలదించుకునేలా ఫారెస్టు దాడులు

**-గవర్నర్‌కు పిర్యాదు చేస్తాం**

**-గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీరాంనాయక్**

**టీ మీడియా,జులై17, సింగరేణి (కారేపల్లి):** కారేపల్లి మండలం మాణిక్యారం ఎర్రబోడు ఊటవాగు ప్లాంటేషన్ మహిళ పోడుదారులపై ఫారెస్టు అధికారుల దాడి అమానుషమని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి రమావత్ శ్రీరాంనాయక్ అన్నారు. ఫారెస్టు అధికారుల దాడుల బాధితులను గురువారం గిరిజన సంఘం నాయకులు పరామర్శించారు. పోడు జరిగిన ఘర్షణపై వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఫారెస్టు సెక్షన్ అఫీసర్ చక్రవతి తమను బూతులు తిట్టారని, పోడు మీ అయ్య జాగిరా...చెప్పరాని మాటలు అన్నారని, ప్రయివేటు భాగాలపై చేతులువేస్తూ నెట్టి, జుట్టు పట్టి కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. పోడులో సగం ప్లాంటేషన్ కు సగం సాగుచేసుకోవచ్చు అనే ఒప్పందంతో తమ సాగు పోడును ప్లాంటేషన్ ఇచ్చామని ప్లాంటేషన్ వేసిన తర్వాత తమను పట్టించుకోలేదన్నారు.తమ భుక్తిని లాక్కొని తమపైనే దాడులకు దిగుతున్నారన్నారు.

**ఎఫ్‌డీవో తో చర్చించిన నేతలు**



మహిళ పోడుదారులపై మగ ఫారెస్టు అధికారుల దాడులపై ఫారెస్టు డివిజనల్ అధికారి వెంకట్‌నాయక్‌తో గిరిజన సంఘం నాయకులు మాట్లాడారు. కారేపల్లి ఎఫ్‌ఆర్వో కార్యాలయంలో రేంజర్ పీ.ఏపాప్రొడిటర్స్‌తో చర్చించారు. ఫారెస్టు దాడులను గిరిజన సంఘం నాయకులు నిరసించారు. సమస్య పరిష్కారం దిశగా కాకుండా కొందరు అధికారులు జఠిలం చేసే విధంగా దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఏ అధికారంతో పోడుదారులపై దాడులు చేస్తారని ప్రశ్నించారు. అనంతరం ఫోనులో ఎఫ్‌డీవో తో గిరిజన సంఘం

మిగతా 3లో

# కోటమైసమ్మ జాతర దుకాణాల వేలం

**పెరిగిన వేలంపాట ఆదాయం.**



**టీ మీడియా,జులై17,సింగరేణి(కారేపల్లి ):** సింగరేణి మండలంలో త్వరలో రాబోవు దసరా పండుగ జాతర సందర్భంగా జరిగే ఉసిరికాయలపల్లి కోటమైసమ్మతల్లి జాతరలో దుకాణాల ఏర్పాటుకు దేవదాయశాఖ గురువారం వేలం పాటలు నిర్వహించింది. ఈ వేలం పాటలో పాటదారులు పోటికి వచ్చి వేలం పాటను పెంచేయటంతో అలయానికి వేలం ఆదాయం పెరిగింది. ఆలయం చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, దేవాదాయ పర్యవేక్షణ ఆధికారి ఈఎల్వీ వెంకట్రావు, ఈవో కొండకింది వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో పాటలను ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. కొబ్బరికాయల దుకాణం వేలం వాయిదా పడగా మిగతా 5 అంశాలకు సంబంధించి నిర్వహించిన వేలం గత ఏడాది కంటే .3లక్షలకు పైగా ఆదాయం లభించింది. దసరా సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో సెప్టెంబర్ 26 వ తేదీ నుంచి అక్టోబర్ 6వ వరకు 11రోజులు జరిగే జాతరలో మిఠాయిలు అమ్ముకునే లైసెన్స్ హక్కులు రూ.నన్నెబోయిన మల్లయ్య రూ.2.10 లక్షలకు దక్కించుకున్నారు. కొబ్బరి చిప్పలు ప్రోగు హక్కులను రూ.1.81 లక్షలకు కే.త్రిమూర్తులు, ఐస్ అమ్ముకొను లైసెన్స్ హక్కు రూ. 36,500 కు బి. లక్ష్మీ దక్కించుకున్నారు. పుట్నాలు, పేలాలు అమ్ముకొనుటకు రూ. 72 వేలకు నాగరాజు కైవసం చేసుకున్నారు. లడ్డు పులిహోరలకు అమ్మకాలకు రూ.1.51 లక్షలకు రంజిత్‌లకు దక్కించుకున్నారు. కొబ్బరికాయలు, పూజా సామాగ్రి, లడ్డు పులిహోర హక్కుల కోసం ఎవరు ముందుకు రాకపోవడంతో అధికారులు వాయిదా వేశారు. వీటికి సంబంధించిన వేలాన్ని త్వరలో ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్యదర్శి నిరంజన్, అలయ అధికారులు పగడాల మోహనకృష్ణ, పర్సా లలిత్ సాయికుమార్, ఆలయ ప్రధాన అర్చకులు కైలాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన.



**టీ మీడియా,జులై17,సింగరేణి(కారేపల్లి):** సీతారాంపురం గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇండ్లకు కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల, కోటమైసమ్మ ఆలయ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావులు ఇందరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..పేదలకు ఇందిరమ్మ ఇండ్లు వరమన్నారు. పదేండ్లు ఏండ్లుగా ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు ఇచ్చి వారి కలలు సాకారం చేసిందన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చరణ్, కాంగ్రెస్ నాయకులు గుండ్ల జగన్నాథం,అజ్మీర ఈర్య,సుడిగాలి ఉపేందర్,విష్ణు, సురేందర్‌రెడ్డి, చావా శ్రీనివాసరావు,ఉప్పునూరి పద్మ, పోట్లకాయల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**టీ మీడియా,జులై17,సింగరేణి(కారేపల్లి)** :మోటర్ సైకిల్ ను పెట్రోల్ ట్యాంకర్ ఢీ కొని వ్యక్తి మృతి చెందిన ఘటన గురువారం కారేపల్లి మండలం కొమ్ముగూడెం స్టేజీ వద్ద చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం కామేపల్లి మండలం మద్దుపల్లికి చెందిన దుగ్గి సూర్యనారాయణ(52) ఇల్లందు నుండి మద్దులపల్లికి మోటర్ సైకిల్‌పై వెళ్తున్నాడు. ఖమ్మం నుండి ఇల్లందు వెళ్తున్న పెట్రోల్ ట్యాంకర్ ఎదురుగా ఢీకొనటంతో సూర్యనారాయణ అక్కడిక్కడే మృతి చెందాడు.దీనిపై కారేపల్లి ఎస్సై బీ.గోపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉజ్వల భవిష్యత్తు అందించాలి

**-కరకగూడెం ఎస్సై పివిఎన్ రావు**



**టి మీడియా, జులై 17, పినపాక ప్రతినిధి:** ఉపాధ్యాయులు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేయాలని కరకగూడెం ఎస్సై పివిఎన్ రావు అన్నారు.గురువారం 'గూంజ్ సంస్థ సహకారంతో ఆధార్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు'తోలెం రమేష్ ఆధ్వర్యంలో మండలంలోని గొల్లగూడెం,కొత్తగూడెం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బ్యాగ్స్,నోటు పుస్తకాలు,ఆట వస్తువులు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై పివిఎన్ రావు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు బోధించడం వలన విద్యార్థులు ప్రతిరంగంలోముందుంటారన్నారు.విద్యార్థులుఇష్టపడిచదివిఉన్నతస్థాయికిఎదగాలనిసూచించారు.సమాజ సేవలో ఎనలేని సంతృప్తి దాగివుంటుందని ప్రతీ ఒక్కరూ భాగ్యస్వాములు కావాలని పేర్కొన్నారు.విద్యార్థుల కోసం ఆధార్ స్వచ్ఛంద సంస్థ చేసిన సేవ అభినందనీయమని ప్రసంసించారు.ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినందుకు సంస్థ నిర్వహకులు రమేష్ ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు, సిబ్బంది రాధ, శ్రీను, పంచాయతీ కార్యదర్శులు విజయ్,సురేష్,సంస్థ సభ్యులు బట్ట బిక్షపతి,గుడ్ల రంజిత్,గ్రామస్థులు పాల్గొన్నారు.

# నిరక్షరాశులకు శాపంగా విఓఏల తీరు



**-సిఎస్ పి పాయింట్లకు సంబంధలు**
**-అధికారుల పర్యవేక్షణాలోపం**

**టీ మీడియా,జులై17,సింగరేణి(కారేపల్లి):** సింగరేణి మండల పరిధిలో స్వయం సహాయక సంఘాల గ్రూపులపై మండల అధికారుల పర్యవేక్షణ లోపంతో ఎస్ హెచ్ జి గ్రూపులలోని నిరక్షరాశులకు శాపంగా మారాయి. గత కొన్నాళ్లుగా స్వయం సహాయక సంఘాల గ్రూపులకు సంబంధించిన లావాదేవీలకు, కొత్త రుణాల మంజూరి విషయంలో నిరక్షరాశులు ఆయన గ్రూప్ సభ్యులను టార్గెట్ గా చేస్తూ వివో ఏలు చేతికి అందిన కాడికి దన్నుకుంటున్న వైనం మండలంలో నెలకొంటుంది. కొత్త రుణాలు గ్రూప్ లావాదేవీలకు సంబంధించి బహిరంగంగా వివోఎ లకు గ్రూప్ సభ్యులకు జరుగుతున్న గొడవలు, అధికారులు మాత్రం వారికి ఏం సంబంధం లేనట్టు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నట్టు ఉండటంతో అధికారుల పనితీరు తేటతెల్లమవుతుంది. స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన అవకతవకలు బహిర్గతం అవుతున్నా అధికారులు విచారణకు వెళ్లే లోపు వివోఏ లు గ్రూప్ సభ్యులతో మంతనాలు జరిపిస్తూ విషయం పెద్దది కాకుండా సద్దుమణిగిస్తున్న వ్యవహారాలు మండలంలో విచ్చలవిడిగా ఉన్నాయని కొంతమంది గ్రూప్ సభ్యులు మాట్లాడుకోవడం చర్చనీయాంశంగా మారుతుంది. మండలంలో ఎస్ హెచ్ జి గ్రూపుల్లో జరుగుతున్న అవకతవకలు గురించి తెలిసిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మాత్రం గ్రూప్ సభ్యులు, వివోఏలు సమస్య పరిష్కరించుకుంటున్నారని లిఖితపూర్వకంగా చెప్పడం లేదంటూ చెబుతూ చేతులు దులుపుకుంటున్న వైనం మండలంలో నిరంతరం జరుగుతున్న ప్రక్రియగా కొనసాగుతుంది.

**బ్యాంకులకు సంబంధం ఏమిటో**

ఎస్ హెచ్ జి గ్రూపులలో తీసుకున్న రుణాలు తీర్చడానికి పేదలైన గిరిజన మహిళలు కాయకష్టం చేసుకుంటూ కూడబెట్టుకున్న డబ్బులను తిరిగి ప్రతినెల సి ఎస్ పి బ్యాంకుల ద్వారా చెల్లిస్తున్నారు. కానీ వారు చెల్లించిన డబ్బులు మాత్రం బ్యాంకులో జమ కావడం లేదని వాపోతున్నారు. బుక్కు కీపర్ లు, వివో ఏలు మాత్రం లోను తీరిందని కొత్త రుణాల కోసం బ్యాంకుకు గ్రూపు సభ్యులను బ్యాంకుకు తీసుకురావడం విశేషం. లోను మొత్తం కట్టడం అయిపోయిందని గ్రూపు సభ్యులు లోను కోసం బ్యాంకుకు వస్తే మీ రుణం ఇంకా తీరలేదని ఇంకా బాకీ ఉందని చెప్పగానే కంగు తింటున్నా ఘటనలు ఎన్నో మండలంలో చోటుచేసుకుంటున్నాయి.ఇకనైనా జిల్లా స్థాయి అధికారులు మండలంలో గల స్వయం సహాయక సంఘాల గ్రూప్ సభ్యులతో లోతుగా విచారణ చేసి చేతివాటం చూపిస్తున్న అధికారులపై తక్షణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుకుంటున్నారు.




# విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

**టి మీడియా, జులై 17, పినపాక ప్రతినిధి** :పినపాక మండలం, ఉప్పాక గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం బిటిపిఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు,పెన్నులు, జామెట్రీ బాక్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు అందజేశారు. అనంతరం సిఈ బిచ్చన్న మాట్లాడుతూ,బిటిపిఎస్ ఉద్యోగులు సామాజిక సేవ చేయాలనే ఉద్దేశంతో, సమీప గ్రామాల ప్రజలకు సాయం అందించేందుకు ముందుకు రావడం శు భ పరిణామం అన్నారు. విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడం వలన వారికి ఉజ్వల భవిష్యత్తును అందించిన వారమవుతామన్నారు. పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న బిటిపిఎస్ ఉద్యోగుల హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శంగా నిలవాలన్నారు.ఈ సందర్భంగాసి ఈ బిచ్చన్న ను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిటిపిఎస్ ఉద్యోగులు రామ్ ప్రసాద్,పార్వతి, ఎంఈఓ నాగయ్య, కాంప్లెక్స్ హెచ్ఎం రమణ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిపిఐ మండల కార్యదర్శిగా రావులపాటి

**టీ మీడియా, జులై 17, ముదిగొండ :**



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నూతన మండల కార్యదర్శిగా ముదిగొండ గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు శ్రీ రావులపాటి శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ముదిగొండ లోని స్థానిక నవతేజ ఫంక్షన్ హాల్ లో జరిగిన పార్టీ మండల మహాసభలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

**రాజకీయ చరిత్ర**

మొట్టమొదటిగా సిపిఐ ఎం పార్టీ సానుభూతిపరుడు గ్రామ పార్టీ సీనియర్ సభ్యుడిగా ఉన్నారు డివైఎఫ్ఐ మండల అధ్యక్షులుగా పాలేరు డివిజన్ నాయకులుగా పనిచేశారు వామపక్ష పార్టీ అయిన సిపిఐ లో తన రాజకీయ ప్రస్తావనాన్ని కొనసాగిస్తున్నారు కమ్యూనిస్టు పార్టీగా తన జీవితాన్ని కొనసాగించాలని బుర్జ్వ ఇతర పార్టీలో చేరొద్దని తన నిర్ణయాన్ని తీసుకుంటూ కమ్యూనిస్టు పార్టీ గానే ఉన్నారు తను అగ్రకులానికి చెందిన కుటుంబమైనతన జీవితం మొత్తం పేదల పక్షానే పనిచేయాలని అంకితభావంతో ఉన్న ఆయన సిపిఐ నితిరిగి మండలంలో పునరుద్ధరణ కోసం మండల మహాసభలో ఈ నిర్ణయం తీసుకున్నారు .శ్రీనివాసరావు ముదిగొండ మండల నూతన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా పలువురు శ్రేయోభిలాషులుతెలియజేస్తున్నారు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం

**-ఎంపిఓ వెంకటేశ్వరరావు**

**టి మీడియా, జూలై 17, పినపాక ప్రతినిధి:** పినపాక మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో నివసించే ప్రజలు సీజనల్ వ్యాధుల భారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీవో వెంకటేశ్వరరావు సూచించారు.ఈ సందర్భంగా ఆయనఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లో పరిసరాలు బురదమయంగా ఉన్నాయని స్థానికుల నుండి ఫిర్యాదు రావడంతో, గురువారం ఆయన స్థానిక పంచాయతీ కార్యదర్శి జైపాల్ రెడ్డితో కలిసి నీరు నిలిచి బురదగా ఉన్న ప్రదేశాలలో ట్రాక్టర్ తో గ్రావెల్ పోసి గుంతలు పూడ్పించారు . అనంతరం వర్తక సంఘం అధ్యక్షులు గుండు సురేష్ తో కలిసి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపివో మాట్లాడుతూ, వ్యాపారస్తులు డ్రైనేజీకి ముందు ఎటువంటి దుకాణాలు ఏర్పాటు చేయవద్దని సూచించారు.వర్తక సంఘం నూతనంగా ఎన్నికైనందువల్ల ప్రభుత్వ అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు సురేష్, లక్ష్మణ్, మురళి,భాస్కర్ రెడ్డి, కమలాకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఆందోళన.

**టీ మీడియా,జూలై17,చింతూరు:**చింతూరు మండలంలోని చదలవాడ పంచాయతీ లక్కవరం లో మంచినీటి సమస్యను పరిష్కరించాలని గ్రామంలోని వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామంలోని మహిళలు మహిళా సంఘం గిరిజన సంఘం ఆధ్వర్యంలో తులసిపాక సచివాలయం వద్ద ఆందోళన నిర్వహించినారు. గురువారం లక్కవరం గ్రామస్తులు ఏడాదికిపైగా వాటర్ ట్యాంక్ నుండి వాటర్ సప్లై రావడం లేదని అనేకసార్లు సచివాలయం అధికారులు దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది. కానీ సమస్య ఏమాత్రం పరిష్కారం లేదు ఈ మధ్యకాలంలో గ్రామంలోని ఉన్న బోరింగ్లు సైతం రిపేర్ వచ్చి మురుగునీరు వాసనతో కూడినటువంటి నీరు రావడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని కూడా స్థానిక సచివాలయం అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన కనీసం రి ప్రెస్సింగ్ కానీ బోరింగ్ మెకానిక్ తో రిపేర్ చేయించడం కానీ ఎలాంటి పనులు చేయించకపోవడంతో ఆగ్రహించిన గ్రామస్తులు ఖాళీ బిందెలతో మాకు మంచి నీటిని ఏర్పాటు చేయండి అని మా నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. అంతేకాకుండా గ్రామంలోని వీధిలైట్లు లేకపోవడం వల్ల రాత్రి అయితే గ్రామం అంతా అంధకారంలో ఉంటుందని వీధిలైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ తులసి పాక కేంద్రం లో ఉన్న గ్రామ సచివాలయం వద్ద ఆందోళన నిర్వహించడం జరిగినది. ఈ సమస్యపై స్థానికంగా ఉన్న అధికారులు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన గ్రహించినారు అనంతరం గిరిజన సంఘం సీనియర్ నాయకులు మడకం చిన్నయ్య మాట్లాడుతూ నూతన కూటమి ప్రభుత్వం నిత్యం అభివృద్ధి సంక్షేమ జ్యేయంగా పనిచేస్తున్నామని ప్రకటనలకు మాత్రమే పరిమితం అయిందని మౌలిక సౌకర్యాలు తీర్చడంలో విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు సాదుల లలిత, మడకం కాంతమ్మ మడవి దుర్గ, వెంకమ్మ, సూడ ముత్తమ్మ కాదుల భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.




## కళాశాలను సందర్శించిన బోర్డు పరిశీలకులు

**టి మీడియా, జూలై 17, పినపాక ప్రతినిధి:** అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం ఇంటర్మీడియట్ బోర్డు పరిశీలకులు హేమచందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కాలేజీలో జరిగిన అడ్మిషన్స్, తరగతి గదులను, సైన్స్ ల్యాబ్స్, ఫిజిక్స్ తరగతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలేజీలో ఇంకా అడ్మిషన్స్ పెంచాలని తెలిపారు . కళాశాలకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా ఇంటర్మీడియట్ బోర్డు నుండి మీకు వెంటనే కల్పిస్తామన్నారు. గత సంవత్సరం 73 ఉన్న అడ్మిషన్స్ ను ఈ సంవత్సరం 100కు పెంచి నందున కళాశాల ప్రిన్సిపాల్ నెల్లూరి శేషు బాబు, కళాశాల అధ్యాపకులను అభినందించారు.



## మాచినపేటతండాలో కార్డన్ సెర్చ్

**టి మీడియా, జూలై 17,జూలూరుపాడు :** చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ అన్నారు. గురువారం ఎస్పీ రోహిత్ రాజు ఆదేశానుసారం జూలూరుపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని మాచినపేటతండాలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంట్లో సోదాలు చేపట్టారు. ఈ తనిఖీల్లో రూ.4 వేల విలువ గల గుడుంబా, రూ.15 వేల విలువ గల మద్యం బాటిళ్లు, రూ.3,500 విలువ గల గుట్కా ప్యాకెట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. అలాగే సరైన పత్రాలు లేని 65 వాహనాలకు రూ.8,900 జరిమానా విధించినట్లు చెప్పారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మట్కా, జూదం, బెట్టింగ్, గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐ రవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క తలపై కూలిన కూరగాయల బతుకమ్మ

**టి మీడియా, జూలై 17,ములుగు:** జిల్లా కేంద్రంలోని గిరిజన భవనంలో గురువారం నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి వేడుకలలో భాగంగా మహిళా సంఘాల సభ్యులు మంత్రి సీతక్కకు స్వాగతం పలికేందుకు వినూత్నంగా కూరగాయలతో బతుకమ్మలను పేర్చారు. అన్ని రకాల కూరగాయలతో కూడిన ఓ బతుకమ్మను మంత్రి సీతక్క తన తలపై పెట్టుకుని ముందుకు నడవసాగింది. అంతలోనే ఉన్నట్టుండి.. ఆ కూరగాయల బతుకమ్మ కూలిపోయింది. దీంతో కూరగాయలన్ని చెల్లాచెదురై పోయాయి. ఉన్న కూరగాయలను సర్దుకుని మంత్రి సీతక్క ముందుకు నడచింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.



# గంజాయి తరలిస్తున్న వ్యక్తులు అరెస్ట్



**టి మీడియా, జూలై 17,బయ్యారం :** ఆంధ్రా నుండి తెలంగాణకు గంజాయి తరలిస్తున్న ఇద్దరిని మహబూబాద్ జిల్లా బయ్యారం పోలీసులు పట్టుకున్నారు. అందుకు సంబంధించిన వివరాలను గార్ల బయ్యారం సీఐ రవికుమార్ గురువారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మంచిర్యాలలోని రాజీవ్ నగర్‌కు చెందిన పర్లపల్లి రాజు, వేల్పుల శాంతి కుమార్, హుజురాబాద్ కు చెందిన రాజు జల్సాలకు అలవాటు పడి ఖర్చులకోసం గంజాయి వ్యాపారం నిర్వహించాలని నిశ్చయించుకున్నారు. ఈ క్రమంలోఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం సమీపంలో గల గోరాపూర్ లో గంజాయిని తీసుకువచ్చేందుకు రాజు, శాంత కుమార్ వెళ్లారు. గంజాయి ప్యాకెట్లను తీసుకొని ట్రైన్ లో తిరిగి వస్తూ ఉండగా పోలీసులు తనిఖీ చేస్తున్నారనే విషయం పసిగట్టి ఖమ్మం దాటిన అనంతరం గార్ల రైల్వే స్టేషన్లో ఇద్దరు గంజాయి ప్యాకెట్లతో దిగిపోయారు. అనంతరం వాటిని తీసుకొని ఆటోలో బయ్యారం మండలం గంధంపల్లి బస్ స్టాప్ కి చేరుకొని అక్కడి నుండి మహబూబాబాద్ వెళ్లేందుకు బస్టాండ్ వద్ద వెయిట్ చేస్తూ ఉన్నారు. ఈ క్రమంలో బయ్యారం ఎస్ఐ తిరుపతి వాహన తనిఖీలు చేస్తుండగా అనుమానస్పదంగా లగేజ్ బ్యాగ్ తో ఉన్న ఇద్దరు వ్యక్తులు పోలీసులు చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. వెంబడించి వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించడంతో గంజాయి తరలిస్తున్నట్లు నేరాన్ని ఒప్పుకున్నట్లు సీఐ తెలిపారు. వారి వద్ద నుండి 5.385 కిలోల గంజాయి ని స్వాధీనం చేసుకొని, రెండు మొబైల్ ఫోన్లు సీజ్ చేశామన్నారు. గంజాయి ముఠాను పట్టుకోవడం పట్ల ప్రతిభ కనబరిచిన ఎస్ఐ తిరుపతి సిబ్బందిని, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కోకెన్, డీఎస్పీ తిరుపతిరావు అభినందించినట్లు తెలిపారు.

## లెక్చరర్ పోస్టు కొరకు దరఖాస్తుల ఆహ్వానం..

**టీ మీడియా,జూలై17,చింతూరు:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల చింతూరు నందు ఖాళీగా ఉన్న ఇంగ్లీష్ పోస్టుకు అతిథి అధ్యాపకుల ప్రాతిపదికన భర్తీ చేయాలని ఇంటర్మీడియట్ విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలు ఇవ్వడం జరిగింది.సంబంధిత సబ్జెక్ట్ నందు పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో 50% శాతం మార్కులతో ఉత్తీర్ణతకలిగి ఉండాలి, బోధనాఅనుభవంఉన్నవారికిప్రాధాన్యత ఉంటుందని,అదేవిధంగాపదవివిరమణ పొందినప్రిన్సిపల్స్, జూనియర్ లెక్చరర్స్, స్కూల్ అసిస్టెంట్స్,ప్రొఫెసర్స్ కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కళాశాల ప్రిన్సిపాల్ కే.రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.పూర్తి వివరాలకు కొరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ని సంప్రదించాలని తెలిపారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పలకల పంపిణీ



**టీ మీడియా, జూలై 17, ముదిగొండ :** ఎంపీపీఎస్ రాఘవపురం పాఠశాలలో ఓ విలక్షణమైన సాంఘిక కార్యక్రమం జరిగింది. గోకర కౌశిక్ గౌడ్ తన పుట్టినరోజు సందర్భంగా సామాజిక సేవా దృక్పథంతో విద్యార్థులకోసం ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆయన తాత బుర్ర ధర్మయ్య గౌడ్ చేతుల మీదుగా పాఠశాల విద్యార్థులందరికీ, అంగన్వాడి పిల్లలందరికీ మరియు వికలాంగుల భవిత కేంద్రంలోని చిన్నారులకు స్కూల్ బ్యాగులు, పలకల పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి రమణయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, "పిల్లల విద్యా అభివృద్ధికి ఈ విధమైన చర్యలు ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఇది ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుంది" అని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రత్యేక ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు,గ్రామపెద్దలు,తల్లిదండ్రులుఈకార్యక్రమంలోపాల్గొన్నారు. కార్యక్రమాన్ని గ్రామస్తులు అభినందించారు. విద్యార్థుల ముఖాలపై కనిపించిన ఆనందం ఈ సేవా కార్యక్రమం విజయవంతమైనదని చాటిచెప్పింది.

## నేడు కరకగూడెం రానున్న కేటీఆర్



**టి మీడియా, జూలై 17, పినపాక ప్రతినిధి:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు నేడు (శుక్రవారం ) కరకగూడెం రానున్నారు. పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ శాసనసభ్యుడు రేగా కాంతారావు మాతృమూర్తి రేగా నర్సమ్మ గతవారం మృతిచెందడంతో, రేగా కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు. ఈ సందర్భంగా మండలంలోని భట్టుపల్లి స్టేడియం నందు హెలిపాడ్ ల్యాండింగ్ ప్రదేశాన్ని గురువారం ఆర్ అండ్ బి డిఈ సతీష్ , ఏడూళ్ళ బయ్యారం సీ ఐ వెంకటేశ్వర్లు తో కలిసి రేగా కాంతారావు పరిశీలించారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



**టీ మీడియా, జూలై 17, ముదిగొండ:** మండలంలోని వెంకటాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మాత్యులు గౌరవనీయులైన శ్రీ మల్లు భట్టి విక్రమార్క సారథ్యంలోకాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లకు గురువారం ముగ్గు పోసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు గుడిపూడి బుచ్చిరామయ్య, శ్రీధర్ స్వామి హౌసింగ్, ఏ. ఇ , పంచాయతీ సెక్రటరీ శ్రవంతి ,వెంకటాపురం గ్రామ శాఖ అధ్యక్షులు కందుల బాలచందర్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్%d%గ్రామ శాఖ ఉపాధ్యక్షులు గంట వెంకట్రావు గంట కృష్ణ సేవాదళ్ అధ్యక్షులు చిర్ర శ్రీను , బాబురావు మయూరి మదార్ బీ గ్రామ కాంగ్రెస్ నాయకులు పంచాయతీ సిబ్బంది ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పనులను సకాలంలో పూర్తి చేయాలి

వెడల్పు తో ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహ రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### మహిళల ఆర్థిక సాధికారతే..

సాధికారత దిశగా అడుగులు వేస్తున్నారని,రుణాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు.జిల్లాలో 19 వేల 400 పై చిలుకు కొత్త కార్డులు ఇస్తున్నామన్నారు.అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, సంక్షేమగురుకులాల్లోనూ పిల్లలకుసన్న బియ్యంతోభోజనంఅందిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో ఆర్సన్యాసయ్య, డిఎంసివిల్స ప్లయీస్త్రీలత, పాలేరునియోజకవర్గప్రత్యేక అధికారిరమేష్, మార్కెట్కమిటీ చైర్మన్లు, నియోజకవర్గ తహసీల్దార్లు, ఎంపిడివోలు, మండలసమాఖ్య సభ్యులు, ఏపిఎంలు, మహిళలు, ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## సమాజం తలదించుకునేలా ఫారెస్టు దాడులు

నేత రమావత్ శ్రీరాంనాయక్ మాట్లాడారు. మహిళలపై దాడి చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చర్చలకు పిలిచి అకారణంగా రెచ్చకొట్టుడు, దాడులకు పాల్పడటంతో ఏమిటని ప్రశ్నించారు. పోడుదారులకు ఒప్పదం ప్రకారం న్యాయం చేయాలన్నారు. దాడులకు పాల్పడిన వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

**కమీషన్లు, గవర్నర్‌కు పిర్యాదు చేస్తాం**

మహిళలని చూడకుండా ఇష్టం వచ్చినట్లు అటవిక దాడులకు పాల్పడిన ఫారెస్టు అధికారులపై ఎస్టీ కమీషన్, మానవహక్కుల కమీషన్, మహిళ కమీషన్ తోపాటు గవర్నర్‌కు పిర్యాదు చేయనున్నట్లు గిరిజన సంఘ రాష్ట్ర కార్యదర్శి శ్రీరాంనాయక్, జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం లు అన్నారు. కారేపల్లిలో వారు విలేకరులతో మాట్లాడుతూ పోడుదారులపై ఎలాంటి దాడులు చేయబోమని మంత్రి సీతక్క తెల్పిన అధికారులు అతి ఉత్సహంతో ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ముందు పిర్యాదు చేసిన బాధితుల పిర్యాదుపై కాకుండా, ఫారెస్టు వారు ఇచ్చిన పిర్యాదుపై కేసులు పెట్టడం న్యాయం కాదన్నారు. పక్షపాతం లేకుండా వ్యవహరించాలని కోరారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కన్వీనర్ వాంకుడోత్ అమర్‌సింగ్, అదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు, గిరిజన సంఘం నాయకులు బాదావత్ శ్రీను, భూక్యా కృష్ణనాయక్, అజ్మీర శోభన్‌నాయక్, లావుడ్యా రవి, గుగులోత్ నాగేశ్వరరావు, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు, సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర, అన్నారపు కృష్ణ, ముక్కా సీతారాములు, వినోద్,ఐద్వా మండల కార్యదర్శి కే.ఉమావతి తదితరులు పాల్గన్నారు.

## నాణ్యమైన బొగ్గు సరఫరాకు చర్యలు

ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జి.ఎం షాలెం రాజును అడిగి తెలుసుకున్నారు. అనంతరం బొగ్గు ఉత్పత్తి , రవాణా, రోజు వారి లక్ష్యాలను అధిగమించి రవాణాకు ఆటంకాలు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలన్నారు. అనంతరం జేవిఆర్ ఓసి వ్యూ పాయింట్ వద్ద మొక్కలను నాటారు. జెవిఆర్ సి.హెచ్.పి లోడింగ్ పాయింట్ ను సందర్శించి సి.హెచ్. పి నందు రైలు మార్గం ద్వారా జరుగుతున్న బొగ్గు రవాణా గురించి, బంకర్ నుండి దుమ్ము ధూళి వెలవడకుండా తీసుకుంటున్న జాగ్రత్తలను పరిశీలించారు.ఉత్పత్తి అయిన బొగ్గు రవాణా చేయాలని, బొగ్గు గ్రేడ్ లను పరిశీలించి నాణ్యమైన బొగ్గును సరఫరా చేయాలనీ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు ఎస్ ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏరియా ఇంజినీర్ కె.సూర్యనారాయణ రాజు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జేవిఆర్ ఓసి ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, కిష్టారం ఓసి ఎంవి. నరసింహారావు, జేవిఆర్ సి.హెచ్.పి డీజీఎం (ఈ%డ%ఎం) కె. సోమశేఖర్, డీజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డీజీఎం (ఐఈడి) ఎన్.యోహాన్, కొత్తగూడెం ఏరియా ఇతర విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.